



# కళలకు పుట్టిల్లు ఖమ్మం జిల్లా

## ప్రముఖ వైద్యురాలు డా.కావ్య యాలమూడి

- 'నెలనెలా వెన్నెల'తో సాంప్రదాయాలను సంరక్షించుకుందాం..
- నెల నెలా.. వెన్నెల ఖమ్మం ప్రజల నిండు పున్నమి లాంటిదని కితాబు
- ఇలాంటి విలువైన కార్యక్రమాలకు మా సహకారం ఉంటుంది
- అలరించిన 'జనరల్ బోగీలు 'నాటిక..
- భారీగా తరలొచ్చిన అభిమానులు
- కళలకు వేదికగా విరాజిల్లుతున్న ఖమ్మం భక్తరామదాసు కళాక్షేత్రం..

వనం నాగయ్య, (కెరటం న్యూస్):

**'నెలనెలా వెన్నెల' కార్యక్రమం నేటి తరానికి** చాలా అవసరమనీ, నేటి ఆధునిక యుగంలో కనుమరుగవుతున్న సాంప్రదాయాలు సంస్కృతి అలవాట్లు మానవత్వం ఎదుటి వారికి సేవ సేవ చేయాలన్న తపన కనుమరుగవుతున్న నేటి రోజుల్లో నెలనెలా వెన్నెల అనే కార్యక్రమం ద్వారా సంరక్షించుకుందామని ప్రముఖ వైద్యురాలు ఖమ్మంలోని కావ్య హాస్పిటల్స్ నిర్వాహకురాలు డాక్టర్ కావ్య చంద్ యాలమూడి అన్నారు. ఆదివారం ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో నెలనెల వెన్నెల 91వ నెల కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ కావ్యచంద్ యాలమూడి మాట్లాడుతూ... నెలనెలా వెన్నెల కార్యక్రమం ఖమ్మం ప్రజలకు ఓ నిండు పున్నమి లాగా అలరింప చేస్తున్నదని ఇటువంటి మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్న నిర్వాహకులు అభినందనీయులన్నారు. అటు సాంప్రదాయ కళలను ప్రోత్సహిస్తూ ఇటు స్థానిక కళాకారులకు వేదికగా ఇంత మంచి కార్యక్రమాలు నిర్వహిస్తూ అండదండలిస్తున్న నెలనెలా వెన్నెలకు మా ప్రోత్సాహం ఎప్పుడూ కొనసాగుతుందని అన్నారు. ఖమ్మం జిల్లా అనేక కళారంగాలకు పుట్టిల్లు అని అన్నారు. ఎందరో వివిధ రంగాలలో కళాకారులుగా ఖమ్మం జిల్లా నుంచి ఎదిగారని డాక్టర్ కావ్య గుర్తు చేశారు. ఖమ్మం జిల్లా అన్ని రంగాల్లోనూ ముందు వరుసలో పయనిస్తుందని ఆమె అన్నారు. సమాజంలో చెడు పోకడలకు చెక్ పెట్టేలా, మనుషుల మధ్య అంతరాలు తగ్గించేలా, ఇలాంటి సాంప్రదాయ సంస్కృతి విలువలు చాటి చెప్పేందుకు భక్త రామదాసు కళాక్షేత్రం వేదికగా ఇలాంటి విలువైన కార్యక్రమాలు నిర్వహించుకోవడం చాలా అవసరమన్నారు. రాబోవు రోజుల్లో ఇలాంటి కార్యక్రమాలు మరింత నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. ఇలాంటి నాటికలను నిర్వహించడం వల్ల ప్రధానంగా సమాజంలోని విపరీత పోకడలతో కనుమరుగవుతున్న గౌరవ మర్యాదలను, నేటి యువతకు సాంప్రదాయ బద్ధంగా అందించిన వాళ్ళం అవుతామని డాక్టర్ కావ్య అన్నారు.

**ఇలాంటి కార్యక్రమాలు లేకపోతే కనీసం** సాంప్రదాయాలు, గౌరవ మర్యాదల గురించి ఆలోచనకు కూడా తావు లేదన్నారు. పెద్దలను గౌరవించడం, గురువులకు గౌరవ మర్యాదలు ఇచ్చిపుచ్చుకోవడం నేటి తరానికి నేర్పాల్సిన అవసరం ఉందన్నారు. ప్రధానంగా యువత పెడదారి పట్టకుండా, మన వంతుగా ప్రతి ఒక్కరం వారి భవిష్యత్తును కాపాడేలా వారిని సన్మార్గంలో నడపాల్సిన బాధ్యత సమాజ పౌరులుగా నెల నెల వెన్నెల కార్యక్రమం నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. విలువలతో కూడిన ఇలాంటి కార్యక్రమాలు తప్పకుండా అవసరమైనది ఆమె తెలిపారు. రాబోవు రోజుల్లో మనందరి సహకారంతో ఇలాంటి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించుకుందామని అన్నారు అందుకని తన వంతుగా సహకారం ఎల్లవేళలా ఉంటుందని భరోసా ఇచ్చారు. మరో అతిథి ముకుంద ట్రస్ట్ చైర్మన్ చెరుకూరి రాజి మాట్లాడుతూ ఇటువంటి ప్రోత్సహిస్తున్న ప్రేక్షకులు అభినందనీయులని అన్నారు ఈ కార్యక్రమంలో అతిధులు కాళ్ళ పాపారావు యలమూడి రవీందర్ గారు కార్యక్రమాన్ని నిర్వాహకులు అమరజీవి అన్నాబత్తుల సుబ్రహ్మణ్య కుమార్, మోటమర్రి జగన్మోహన్‌రావు, కె.దేవేంద్ర, డాక్టర్ నాగబత్తిని రవి, వేముల సదానంద్, నామ లక్ష్మీనారాయణ, కొండలరావు, కృష్ణ, వీరబాబు, చరణ్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ముందు రాయల్ డాన్స్ అకాడమీ కూచిపూడి నృత్యాలయం గురువులు రాజు సంతోషినీ రెడ్డిల శిష్య బృందం వారిచే జానపద నృత్యాలు మరియు అభినయ రుద్రనాట్యాలయం గురువులు ఫనీల్ కనకాల శిష్య బృందం చే భరతనాట్యం ప్రేక్షకులను అలరింప చేశాయి.

**అలరించిన 'జనరల్ బోగీలు 'నాటిక..**

**శ్రీ సాయి ఆర్ట్స్ కొలకలూరు** వారి ఆధ్వర్యంలో ప్రదర్శించిన నాటిక జనరల్ బోగీలు ఆకట్టుకుంది. నాటిక రచన. శ్రీ పి.టి. మాధవ్ కాగా. గోపరాజు విజయ్ దర్శకత్వం వహించారు. పి.లీలా మోహన్ సంగీతం అందించారు.
ఆహార్యం.
కె.నాగు
ఆహార్యం అందించారు.. గోపరాజు కార్తికేయ శర్మ రంగాలంకరణ చేయగా ఎం. మధు రంగోద్దీపనం చేశారు. పాత్రలు-పాత్రధారులు గా సావిత్రమ్మ. శ్రీమతి సురభి ప్రభావతి ఆర్పిఎఫ్ కానిస్టేబుల్ ఎం. మధు, హెడ్ కానిస్టేబుల్, కె. నాగేశ్వరరావు, సీ.ఐ. గోపరాజు విజయ్, లాయర్, పి.వినయ్, నిర్వహణ. జి.ఎల్.ఏ.వి.లక్ష్మి పాత్రధారులుగా శ్రోతలను అలరించారు.



